నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 16, నవంబర్ 2023 పేజీలు: 04

# బీజేపీనే నా సర్వస్వం అనుకున్నా..

- నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషిచేశా
- ఎమ్మెల్యే టికెట్ ఇస్తానని మోసం చేసిండ్రు..
- క్యారెక్టర్ లేని వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం బాధగా ఉంది
- అచ్చంపేటలో బీజేపీకి రాజీనామా చేసిన శ్రీకాంత్ భీమా..
- నావే ఎటువైపో 24 గంటలలో ప్రకటిస్తా..
- ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు నాతో ఫోన్‌లో మాట్లాడారు..
- అచ్చంపేట నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లప్పుడు శ్రీకాంత్ భీమా ట్రస్ట్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా..
- విలేకర్ల సమావేశంలో వెల్లడించారు శ్రీకాంత్ భీమా వెల్లడి..

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి, చారగోండ వెంకటేష్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 15:

అచ్చంపేట నియోజకవర్గంలో 2016 సంవత్సరం నుండి నేటి వరకు అనేక కార్యక్రమాలు చేస్తుండడం వల్ల బిజెపి పార్టీ నన్ను గుర్తించి నాడు బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నేతృత్వంలో బిజెపి కండువా కప్పుకోవడం జరిగిందని తెలిపారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని శ్రీకాంత్ భీమా తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అచ్చంపేట మిగతా 2లో..





# నా పాదయాత్రను ఎవడూ ఆపలేడు



- సుధీర్ రెడ్డి.. నీ ఆటలు నా దగ్గర సాగవు
- ప్రజలు మార్పు కోరుకుంటున్నారు, రానుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం- మధుయాష్కీ గౌడ్



హైదారాబాద్/ నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 16:

హయత్ నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి జరిగిన పోలీసుల దాడి తర్వాత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు కదిలారు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ 'మన కోసం-మధన్న పాద యాత్ర' 8వ రోజు కొనసాగింది. హయత్నగర్ మథర్ డైరీ నుండి ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు చాడ వెంకటరెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ నాయకులు చెమట చుక్కలు చిందించి మనం బలపరిచిన కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలబడి, గడప గడపకు ప్రచారం చేయాలని సిపిఐ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ పాదయాత్రకు విచ్చేసిన ప్రతి ఒక్క కామ్రేడ్కు లాల్ సలాం అంటూ స్వాగతం పలికారు. మిగతా 2లో..

# కర్ణాటకలో చూపించాం.. ఇక్కడ మాట నిలబెట్టుకుంటాం..

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) -నవంబర్ 15:

- దీనిపై బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారం..
- పథకాలు అమలు చేస్తున్నామో లేదో వచ్చి చూడాలంటే కేసీఆర్ ముఖం చాటేశారు..
- బీఆర్ఎస్ అబద్దాలు నమ్మొద్దు.. కాంగ్రెస్‌ను గెలిపించాలని హితవు
- కర్ణాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేష్ గుండురావు

కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు నెరవేర్చడం లేదని, తెలంగాణలో ఏం అమలు చేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి దినేష్ గుండురావు మండిపడ్డారు. బుధవారం పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. కర్ణాటక పీసీసీ జనరల్ సెక్రెటరీ డాక్టర్ గుర్రపు నాయుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి శోభారాణి లతో కలిసి కర్ణాటక మంత్రి దినేష్ గుండురావు మాట్లాడారు. ఈ మిగతా 2లో..





# ఎల్‌బీ నగర్ సమ్మిళిత అభివృద్ధే ప్రథమ లక్ష్యం

- మధు యాష్కీ గౌడ్
- సోషల్ మీడియాలో గ్రాఫిక్స్ చూసి ప్రజలు మోసపోరు..

# బీజేపీనే నా సర్వస్వం అనుకున్నా..

(మొదటి పేజీ తరువాయి..)

నియోజకవర్గంలో బిజెపి క్యాడర్ ను అంచలంచలుగా పెంచుతూ స్వయంకృషితో అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు చేరువావడం జరిగిందన్నారు. పార్టీ కోసం ఇప్పటికే రూ.కోట్లలో ఖర్చు పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం లో 2023 సంవత్సరం ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకే కేటాయిస్తామని మాయమాటలు చెప్పి, క్యారెక్టర్ లేని వ్యక్తికి బిజెపిలో ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వడం పై తీవ్రంగా ఖండించారు. నమ్మించి మోసంచేసి, నీతి నిజాయితీ లేని వక్తికి ఇవ్వడంపై బాధ కలిగించిందని తెలిపారు. అయినా బాధలేదు కానీ, టికెట్ రాకపోయినా పర్వాలేదు కానీ అధిష్టానం నాతో నేటి వరకు మాట్లాడకపోవడానికి జీవించుకోలేకపోతున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనుషులకు విలువ లేని పార్టీలో ఉండడం కన్నా స్వేచ్ఛగా అచ్చంపేటలో ప్రజలకు దగ్గరవుతూ ప్రజల మధ్యనే ఉండడం నాకు సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. అచ్చంపేట పట్టణంలో బిజెపి పార్టీ తరపున సతీష్ మాదిగకు టికెట్ కన్ఫామ్ చేసినప్పటి నుండి అధిష్టానం ఒక్కరోజైనా నన్ను పలకరించిన పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే తన సొంత నిర్ణయం తీసుకోకుండా నియోజకవర్గంలో నాతో ఎప్పటికప్పుడు అడుగులు వేస్తున్న నా ప్రజలు, నన్ను నమ్ముకున్న కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని ఈ రాజీనామా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. బుధవారం బిజెపి పార్టీకి రాజీనామా చేస్తూ అధిష్టానికి నా రాజీనామాను పంపిస్తున్నానని తెలిపారు.

గతంలో ఈ నల్లమల ప్రాంతంలో ఏబీవీపీలో తన ప్రయాణం కొనసాగిందని తెలిపారు. 2016 నుండి విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా అచ్చంపేట నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ నల్లమల ఆదివాసులతో పాటు ఇతర ప్రజానీకానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. నా 34 సం. నిజా జీవితంలో ఒక్క మచ్చ లేకుండా నికార్సైనఉన్ నాయకుడిగా సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్ననని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి బిజెపిలో కొనసాగితే ఆర్థికంగా నష్టపోయినప్పటికీ ఎంబాధ లేదన్నారు. కాని పార్టీ నాకు నేటి వరకు ఏమి గుర్తింపు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కొనసాగుతున్న వ్యక్తికి గతంలో ఎన్నో ఉన్నప్పటికీ పార్టీ అధిష్టానం నీతి నిజాయితీ



లేని వ్యక్తులకు కేటాయించడం పై తీవ్రంగా మండిపడ్డారు. శ్రీకాంత్ భీమా అనే వ్యక్తిని నేను నా అచ్చంపేట నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజాసేవకే అంకితం అవుతానని ఈ సందర్భంగా తెలిపారు. శ్రీకాంత్ భీమ ట్రస్ట్ సేవలు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

**బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో అధిష్టాన నేతలతో మాట ముచ్చట..**

అచ్చంపేట నియోజకవర్గం నుండి నాకు టికెట్ రాకపోవడం పట్ల బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అధిష్టాన నేతలు అయిన కేటీఆర్, రేవంత్ రెడ్డిలు పార్టీలోకి రావాలని ఫోన్ ద్వారా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో నన్ను నమ్ముకుని ఉన్న వారితో సుదీర్ఘంగా సంప్రదింపులు జరిపి 24 గంటల్లో నా నిర్ణయాన్ని విలేకరుల సమక్షంలో ప్రకటిస్తానని ఆయన తెలిపారు. శ్రీకాంత్ భీమా అనే వ్యక్తి డబ్బులకు ప్రలోభాలకు అమ్ముడుపోయే వ్యక్తి కాదని సూటిగా అన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అమీర్, జగదీష్ , సాగర్, శశిధర్ లు రాజీనామా చేస్తున్నారని ఆయన తెలిపారు. నిరంతరం అచ్చంపేట లోనే ఉంటూ ఈ ప్రాంత ప్రజలకు నా వంతు సేవా కార్యక్రమాలు శ్రీకాంత్ భీమా ట్రస్ట్ ద్వారా కొనసాగిస్తూ ప్రజల ఆదరాభిమానం పొందుతానన్నారు.



# నా పాదయాత్రను ఎవడు ఆపలేడు..

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. ఓడిపోతారనే భయంతో గులాబీ నేతలు అధికార యంత్రాంగాన్ని పావుల్లా వాడుతూ, మద్దతు దారులని కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేద్దామని భావించారు. కానీ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక బబ్బర్ షేర్ అని తెలుసుకోవాలి. న్యాయవాదిగా ప్రజలకు న్యాయం చేయడం తెలుసు బెదిరిస్తే ఎదిరించడం తెలుసు. సుధీర్ రెడ్డి నీ ఆటలు నా దగ్గర సాగవు. జాగ్రత్త అని హెచ్చరించారు. హయత్ నగర్‌లో పుట్టిన నేను ఈ గడ్డ రుణం తీర్చుకొనే బృహత్తర అవకాశం లభించింది. నా కుటుంబ సభ్యులు నాకు సహకరిస్తే రేపు మీకు అన్నగా తమ్ముడిగా మీలో ఒకడిగా పరిపాలన కాకుండా సేవకుడిగా మీకు సేవలు అందిస్తానని. నియోజకవర్గం నుండి గుండాలను రౌడీలను గచ్చిబౌలికి తరిమేద్దామని అన్నారు. ఎల్బీనగర్లో యువత గంజాయి కి అలవాటు పడ్డారని వారిని సన్మార్గంలో తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, జాబ్ క్యాలెండర్ పెట్టి సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, మీరు నాకు అవకాశం ఇస్తే రేపు రాష్ట్రంలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి స్థానంలో ఉండి అన్ని నియోజకవర్గాల కంటే ఎక్కువ నిధులు తెచ్చి ఎల్బీనగర్ను నెంబర్ వన్ నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని నేను పుట్టిన గడ్డ సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని మధు యాష్కీ అన్నారు.



# ఎల్‌బీ నగర్ సమ్మిళిత అభివృద్ధే ప్రథమ లక్ష్యం

హైదారాబాద్// నేటి ఫోకస్ న్యూస్ నవంబర్ 16:

చంపాపేట్ డివిజన్లో 7 వ రోజు కొనసాగిన పాదయత్ర .. రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తితో యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మధు యాష్కీ గౌడ్ మార్గ మధ్యలో మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు యం రమేష్ కుమార్, యం సదాశివన్ గౌడ్ మరియు సభ్యులు మధు యాష్కీ కి మద్దతు తెలుపుతూ చిరు సన్మానం చేశారు. మధన్న చేయి గుర్తుకే మా ఓటు అంటూ నినాదాలు చేశారు.దివ్యాంగుల సమస్యలు విని పరిష్కారిస్తానన్నారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే, ఎల్బీనగర్ అభివృద్ధే నా లక్ష్యం అన్నారు. జాతీయ స్థాయి నాయకుడిగా ప్రభుత్వ నిధులే కాకుండా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నుండి కూడా నిధులు తీసుకొచ్చి రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రానన్ని నిధులు తీసుకొచ్చే బాధ్యత నాది, అని అన్నారు. ఎల్బీ నగర్ అభివృద్ధి చెందిందని సోషల్ మీడియాలో గ్రాఫిక్స్ చేసి.. అదిగో పులి అంటే ఇదిగో తోక అన్న చందంగా, ఫ్లై ఓవర్లు చూపించి ఇదిగో ఇదే అభివృద్ధి అంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసిన సుధీర్ రెడ్డిపై ప్రజలు విసిగిపోయా రన్నారు. గచ్చిబౌలి విడిచి గల్లీ గల్లీ తిరిగితే ప్రజల సమస్యలు తెలుస్తాయని, ఎన్నికలొస్తే గాని ఆ దంపతులకు ప్రజలు గుర్తుకు రారని ఆరోపించారు. నియోజకవర్గంలో ప్రధానంగా డ్రైనేజీ సమస్య ఉందని గెలిచిన నెల రోజుల్లో యుద్ధప్రాతిపదికన చర్యలు మొదలుపెడితామని హామీ ఇచ్చారు. బస్తీ దవాఖానాలకు సుస్తీ చేసిందని సరైన సిబ్బంది, సౌకర్యాలు లేవని వాపోయారు. చెరువులు కబ్జా చేసిన వాళ్ళే వీధుల్లో వరద పారుతుంటే మొసలి కన్నీరు కారుస్తుండటం సిగ్గు చేటు అన్నారు. మీ ఎమ్మెల్యేగా ఎల్బీ నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు.ఆరు గ్యారంటీలలో మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం, 2500 ఫించన్, 500కే గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ ఉచితం ఇలా 6 నుండి 10వేల రుపాయల లబ్ది పొందుతారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు స్థలం తో 5లక్షలు , వృద్ధులకు 4వేల ఫించన్ 100రోజుల్లో అమలు చేస్తామని అన్నారు.

# కర్ణాటకలో చేసి చూపించాం.. ఇక్కడా మాట నిలబెట్టుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....కర్ణాటకలో హామీలు అమలవుతున్నాయో లేదో వచ్చి చూడాలని కేసీఆర్‌ను ఆహ్వానిస్తే ముఖం చాటేశారని.. పైగా అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.కర్ణాటకలో తాము ఇచ్చిన గ్యారంటీ హామీలను అమల్లోకి తెచ్చామని.. తెలంగాణలోనూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రకటించారు.

కర్ణాటకలో మేం ఇచ్చిన ఐదు గ్యారంటీల్లో నాలుగు గ్యారంటీలు రెండు నెలలుగా అమలవుతూనే ఉన్నాయని, యువనిధి పథకాన్ని జనవరిలో మొదలు పెడుతున్నామన్నారు. మేం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తుంటే ఇక్కడి సీఎం అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు.మేం అమలు చేస్తున్న పథకాలు నిజమో కాదో తెలుసుకునేందుకు రమ్మని పిలిస్తే ముఖం చాటేస్తున్నారన్నారు. కర్ణాటకలో విద్యుత్ సరఫరాపై దుష్ప్రచారం చేస్తున్నారని, రైతులకు అక్కడ నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. బీఆర్ఎస్ నేతల దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్నారు.కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన కొనసాగుతుందని, అధికారం కేసీఆర్ ఫ్యామిలీ కంట్రోల్ చేస్తుందన్నారు. రెవెన్యూ లోటు ఉన్న కర్ణాటకలో విజయవంతంగా పథకాలు అమలు చేసినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్న కేసీఆర్ ను గద్దెదించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కేసీఆర్ గొప్పలు చెప్పడం తప్ప చేసిందేమీలేదన్నారు.బీసీలకు 34శాతంగా ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి తగ్గించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్‌కు అవినీతి డబ్బులతో ఎన్నికలకు వెళ్లడం అలవాటని, ఈసారి ఆయన ప్రయత్నాలు ఫలించవన్నారు. ప్రజలు ఆయనకు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. తెలంగాణలో ప్రజల స్పందన చూస్తుంటే కేసీఆర్ ఓడిపోవడం ఖాయమని తేలిపోతోందన్నారు. ప్రజలు 30వ తేదీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ వేరు కాదని, బీజేపీకి బీఆర్ఎస్ బీ టీంగా పనిచేస్తోందన్నారు.దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. తెలంగాణలో బీసీ డిక్లరేషన్ ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువ ప్రతినిధులను అసెంబ్లీకి పంపించాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్ లు మాట్లాడుతూ... పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి ఓడితే అమెరికాకు వెళుతుందని గులాబీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, అదంతా వట్టి బూటకమన్నారు. మంత్రి దయాకర్ రావు ఓడిపోయాక అమెరికాకు వెళ్లి రెస్ట్ తీసుకోవడం ఖాయమన్నారు.యశస్విని రెడ్డి అభ్యర్థిత్వం హైకోర్టు మెట్లెక్కిన బీఆర్ఎస్ నాయకులకు న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని, ఓటు వివాదం పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసిందని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధంలేని బీఆర్ఎస్ కోవర్ట్ ఎర్రం రెడ్డి తిరుపతిరెడ్డి నిజాయితీకి మారు పేరు అయినా యశస్విని ఝాన్సీ రెడ్డి పై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నిరంజన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి చిలువేరు కృష్ణమూర్తి, అచ్చిరెడ్డి, రవి నాయక్, అశోక్ రెడ్డి, మల్లేశం గౌడ్, కుమారస్వామి, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.





# బల్మూర్ మండలంలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

- అంబాగిరి గ్రామం గులాబీ మయం
- 60 ఏళ్లు మోసపోయాం.. గోసపోయాం
- బల్మూరు మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థికి అశేష స్పందన

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్ నవంబర్ 15:** నియోజకవర్గంలోని బల్మూరు మండల పరిధిలో ఉన్న అంబగిరి గ్రామంలో గులాబీ మయంతో బీఆర్ యస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు కు ప్రజలు అశేష బ్రహ్మరథం పలుకుతూ స్వాగతిస్తున్నారు. బుధవారం బల్మూరు మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వం ప్రచారంలో పాల్గొని ఉద్దేశించి మాట్లాడుతూ.. కొత్త బిచ్చగాళ్లు కాంగ్రెసోళ్లు మూతి పట్టుకుంటున్నారు, గడ్డం పట్టుకుంతుకొని కాంగ్రెస్ కండువా కప్పుకోండి అంటూ బ్రతిమలాడుతున్నారని విమర్శించారు. ఓట్లప్పుడు దగ్గరొచ్చిటోల్ల గురించి ఆలోచించడం దండగ అన్నారు. కాంగ్రెస్ వాళ్లకు ఓటేద్దామా.... ఇప్పుడు మాయమాటలు చెబుతారు అభివృద్ధి ఎక్కడ అని అడుగిటే కేసులేసి జైల్లో పెట్టిస్తారు.... అరవై ఎండ్లు నమ్మి మోసపోయాం ఇక చాలు అంటు, ముందుకు పోతున్న తెలంగాణను వెనక్కి నెట్టేదామని చూస్తున్న కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. వెలుగులు విరచిమ్ముతున్న తెలంగాణ ను మల్ల అంధకారంలో దీపాలు ముట్టించుకునే స్థాయికి దిగజారుస్తరన్నరు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక నియోజకవర్గం గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.





## కాంగ్రెస్‌కి మద్దతు తెలుపుతున్న ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్

**హైదారాబాద్/నేటి ఫోకస్ న్యూస్–నవంబరు 16:** ఎల్బీనగర్లో నామినేషన్ విత్ డ్రా చేసుకొని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ సంపూర్ణ మద్దతు తెలిపిన ఆర్టీసీ సంఘం ఉమ్మడి అభ్యర్థి రాజిరెడ్డి . ఈ సందర్బంగా మధు యాష్కీ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యల వినతి పత్రాన్ని అందజేశారని, వారి సమస్యలను పరిష్కరించడానికి మేనిఫెస్టోలో సంబంధిత అంశాలను చేరుస్తామని ఆర్టీసీ ప్రగతిరథ చక్రానికి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ అశోక్ గౌడ్ నియామకం

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 15:** తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ లు గా తొర్రూర్ కు చెందిన మొగుళ్ళ అశోక్ గౌడ్ భార్య మొగుళ్ల విజయశ్రీ ని రాష్ట్ర క్యాంపెనింగ్ కమిటీ చైర్మన్ టిపిసిసి మధుయాష్కిగౌడ్ నియ మించినట్లు అశోక్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భం గా బుధవారం వారు మాట్లాడుతూ.,తన నియామకం రాష్ట్ర వ్యాప్తం గా ప్రచారం కొరకు నియ మించినట్లు తెలిపారు. ఈ పదవి ని కాంగ్రెస్ పార్టీ బలోపేతాని కి కృషి చేస్తామన్నారు. పార్టీ గుర్తించి నందుకు,సోనియా గాంధీ, రాహుల్, గాంధీ, ప్రియాంకగాంధీ, మధుయాష్కి గౌడ్,రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. డోర్న కల్ నియోజక వర్గాని కి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యం లో పని చేస్తున్నానని, ఎం అశోక్ గౌడ్ భార్య మొగుళ్ళ విజయ శ్రీ ని మహబూబాబాద్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పక్షాన ఇంఛార్జ్ నియ మించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 15**

ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని వినియోగదారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్,హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్‌లు అన్నారు. వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్యభట్ట పాఠశాలలో ఓటు చైతన్యంపై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధమని ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, మంచి నేతను ఎన్నుకునేందుకు ఓటు కీలకమన్నారు. 100 శాతం ఓట్లేయకుండా కేవలం 40 నుండి 70 శాతం ఓట్లు మాత్రమే వేస్తున్నారని,ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకొని మంచి అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్,రాధాకృష్ణమూర్తి, స్వరూప, ఆర్యభట్ట పాఠశాల కరస్పాండెంట్ నేలకుర్తి మధుకర్ రెడ్డి,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి

# కాంగ్రెస్ తల్లి కానుక

- స్థానిక అసెంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ విజయ జోరు ప్రచారం
- స్థానిక అసెంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ విజయ జోరు ప్రచారం
- పల్లె పల్లెలో వంశీకృష్ణకు ప్రజల నీరాజనం, ఘన స్వాగతాలు..పల్లె పల్లెలో వంశీకృష్ణకు ప్రజల నీరాజనం, ఘన స్వాగతాలు..





**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 14:**

అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తన అహంకారపూరిత బెదిరింపులు, దౌర్జన్యాలతో అన్ని హామీలను మరిచిపోయిన గువ్వల బాలరాజు ఈ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరాలని కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత పోయినా ఎన్నికల ప్రచారం లో హామీలిచ్చ, ప్రజలు నమ్మి నాన్ను గెలిపిస్తే, నేను వారిని కొడుతూ, తిడుతూ బెదిరిస్తూ, హామీలు మర్చిపోయ అంటున్నా గుండా బాలరాజు కు ప్రజలు బుద్ధి చెప్పి తీరాలన్నారు. అదేవిధంగా తెలంగాణాలో ఉన్న ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి కాంగ్రెస్ తల్లి కానుక ఇస్తుందన్నారు. లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగార%శీ% ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంగళ వారం అచ్చంపేట నియోజకవర్గం స్తానిక అసెంబ్లి అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ విజయ జోరు లింగాల మండలం లో మొదలైంది. అంబటిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువకులు 200 మంది పైగా భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గ్రామ ఎన్నికల ప్రచారంలో భాగంగా.....

గ్రామ ప్రజలు భారీ ఎత్తున డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికారు. గువ్వల బాలరాజు వ్యవహారి శైలి నచ్చక, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అభివృద్ధి చేసింది లేదని, ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను కొడుతూ, తిడుతూ, భయ భ్రాంతులకు గురిచేసి మభ్యపెట్టడం తప్ప మరొకటి లేదన్నారు. మా గ్రామాన్ని మండలం చేస్తానని మోసం చేశాడన్నారు. అదేవిదంగా బ్యాంక్ ఏర్పాటు చేస్తానని మోసం చేశాడు, కాలేజ్ కట్టిస్తా అని మోసం చేశాడు, బాలరాజు అంటే అన్ని మోసపు మాటలేనని, ప్రజలు గుర్తించాలన్నారు. రేపు జరబోయే ఎన్నికలలో గువ్వల బాలరాజును తరిమికొట్టి, మా స్థానిక నాయకుడిని గెలిపించి అసెంబ్లీ పంపుతాం అంటూ ప్రజలు ముక్తకంఠంతో తెలిపారు ప్రజలు ముక్త కంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్. గ్రామ డిప్యూటీ సర్పంచ్ జనార్ధన్ ఆధ్వర్యంలో స్థానిక అసెంబ్లీ అభ్యర్థి డా.వంశీకృష్ణ, రాష్ట్ర పార్టీ నాయకులు రంగినేని శ్రీనివాసులు రావ్ సమక్షంలో సాధారణంగా కండువాలు కప్పుతూ పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. హస్తం గుర్తుకే మన ఓటు, పోలింగ్ తేది: నవంబర్ 30న. మన బిడ్డల బంగారు భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరుహస్తం గుర్తుకు ఓటుబి బివేయండి అని ఓటర్లను కోరారు. అచ్చంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్టి డా.చిక్కుడు వంశీకృష్ణ గెలిపించండి అన్నారు.





## 'సెయింట్ మేరీస్'లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి మెదక్ జిల్లా (నేటి పోకస్‌న్యూస్) -బామిని రఘుపతి**

సదాశివపేటలోని సెంట్ మేరీస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ రాబర్ట్ %వీ=ఖీ +వీ% శ్రీనివాసన్ పాల్గొన్నారు వివిధ ఆటల పాటలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు %వీ=ఖీ +వీ% శ్రీనివాసన్ బహుమతులు అందించారు. విద్యార్థులకు చదువుతోపాటు వివిధ ఆటలలో పాటలలో శిక్షణ ఇస్తున్నామని ఫాదర్ రాబర్ట్ తెలియజేశారు మధ్యాహ్నము ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పేరెంట్స్ విద్యార్థులందరూ పాల్గొనడం జరిగినది.





## ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన పార్టీ శ్రేణులు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 14:**

పట్టణ కేంద్రం లోని మహబూబాబాద్ రోడ్ లో బిఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి పదకొ%శీ%డవ వార్డు అధ్యక్షుడు రెడ్డబోయిన మహేష్ అధ్యక్షతన వార్డు కౌన్సిలర్ కర్నే నాగజ్యోతి- నాగరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు,మహిళలు,యూత్ నాయకులు ప్రజలు సభకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివచ్చి సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఎన్నికల ఇన్చార్జి గడ్డం ఉదయ్, బిఆర్ఎస్ 11వ వార్డు ప్రధాన కార్యదర్శి మండల సోమన్న, రెడ్డబోయిన అశోక్, సీనియర్ మహిళ నాయకురాలు మడిపెద్ది సైదమ్మ, సమ్మక్క, ఇండ్ల సమ్మక్క, రజిత, రాణి, పద్మ, మంజుల, ముఖ్య నాయకులు భైరబోయిన వెంకటయ్య. ఫైండ్ల వెంకటయ్య, మడిపెద్ది భద్రయ్య సోమసుందరం,వెంకన్న, శ్రీను, అశోక్, రామన్న, రమేష్, సోమన్న,వేణు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





